



# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 03 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, ఆదివారం.23 .11.2025 పేజీలు : 7 వెల : రూ.4
















# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 03 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, ఆదివారం.23 .11.2025 పేజీలు : 7 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# డిజిటల్ లావాదేవీలు - చీకటిలో దాగిన నేరాలు!



**సోషల్ మీడియా వలల్లో బలవుతున్న ప్రజలు**

**తెలంగాణ పోలీసుల ప్రతిభకు వందనాలు**

**చుంచు కుమార్ అఖిల భారతీయ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు**

హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ నవంబర్ 22:

"బుద్ధి లేని పొగరు, బట్టి పీడ వలయురు" ం వేమన

"నువ్వు మేలుకోకపోతే నీ జీవితానికే నష్టం" ం శ్రీశ్రీ

డిజిటల్ యుగం మనకు ప్రపంచాన్ని ఇచ్చింది ం కానీ అదే యుగం చీకటిలో నేరాలకు కొత్త రూపాలు ఇచ్చింది.

ఇప్పుడు నేరం వీధిలో ప్రదర్శించదుబీ అది స్మార్ట్‌ఫోన్ స్క్రీన్ వెనుక దాగి, మనసులు, గౌరవం, సంపదల్ని కాబదుతోంది.

ఒక్క లింక్ క్లిక్ చేస్తే బ్యాంక్ ఖాతా ఖాళీ అవుతుంది.

ఒక్క వీడియో కాల్‌తో గౌరవం పతనం అవుతుంది.

ఒక్క పరిచయం జీవితాంతం బ్లాక్‌మైలింగ్‌కు దారితీస్తుంది.

ఒక్క బెట్టింగ్ సైట్ కుటుంబాన్ని అప్పుల లోకంలోకి తోసేస్తుంది.

ఒక్క ఛాలెంజ్ వీడియో పిల్లల ప్రాణాలను ప్రమాదంలో ఉంచుతుంది.

ఇవి వ్యక్తిగత దురదృష్టాలు కాదు ం సమాజాన్ని తాకుతున్న భారీ అంధకార తుఫాను.

బెట్టింగ్ చిన్న మొత్తాలు, పెద్ద నాశనం

బెట్టింగ్ యాప్‌లు మొదట సరదాగా కనిపిస్తాయి. కానీ 100 రూపాయలతో మొదలైన "సరదా" కొద్దికాటలో వందలు/వేలల అప్పులుగా మారి కుటుంబాల జీవితాన్ని కూల్చుంది. వడ్డీపై వడ్డీ, నకిలీ ఫైనాన్స్ యాప్స్, క్రెడిట్ ఫ్రాడ్లు ం ఇవన్నీ ఆర్థిక విధ్వంసానికి దారితీస్తున్నాయి.

బెట్టింగ్ డబ్బు సంపాదించే మార్గం కాదు ం అది జీవితాలని మింగే అగాధం.

సోషల్ మీడియా: స్నేహం నుంచి బ్లాక్‌మైలింగ్ వరకు

అవిచార పరిచయాలు హాయ్/హాలోలతో మొదలై రొమాంటిక్ నమ్మకాలుగా మారి, చివరగా ఫోటోలు/వీడియోలతో బెదిరింపులకు వెళ్తున్నాయి. ప్రతిరోజూ వందలాది మహిళలు, యువతులు ఇలా బాధపడుతున్నారు. మోసగాళ్ల ప్రధాన ఆయుధం ం మీ స్వంత ఆశా భావం, మీ నమ్మకం.

పిల్లలపై కొత్త ముప్పు ం ప్రమాదకర ఆన్లైన్ ఛాలెంజ్‌లు

బ్లూ వేల్, సీక్రెట్ టాస్క్, దేర్ ఛాలెంజ్‌లు మొదట చిన్న ఆటగా ఉంటాయిబీ తరువాత ప్రమాదంతో తాకి మానసిక ఒత్తిడికి దారి తీస్తాయి. ఒంటరితనం, గేమింగ్ అలవాట్లు పిల్లలను ఈ వలలో తీయగలవు ం తల్లిదండ్రుల ప్రత్యక్ష పర్యవేక్షణ తప్పనిసరి.

డిజిటల్ నేరాల రూపాలు ం జాగ్రత్తలు మాత్రం ఇదిగో

పెట్టుబడి/ట్రేడింగ్ మోసాలు

ఓఎల్ఎక్స్ ఇన్‌స్టాగ్రామ్ కొనుగోలు మోసాలు

ఉద్యోగాల, విదేశీ అవకాశాల మోసాలు

ప్యాకేజీలలో అక్రమ చెలామణీ (డ్రగ్స్ మొదలైనవి)

నకిలీ గుర్తింపు కార్డులు, ఫేక్ ఐడీస్ ద్వారా దోపిడీ

నేరం మారుతుంది ం కానీ బాధితుల అమాయకత్వం అలాగే ఉంటుంది. అందుకే అవగాహన వ్యక్తిగతమైతే ప్రయత్నాత్మకంగా ఉండాలి.

ప్రభుత్వాలు, మేధావులు, మీడియా ం వెంటనే చర్యలు అవసరం

వేమన సూచనను మనసులో పెట్టుకుని:

"వినకపోతే పీడ దాపురించును."

ప్రభుత్వాల బాధ్యతలు:

స్కూల్/కాలేజీలలో డిజిటల్ భద్రత పాఠ్యాంశాలు ప్రవేశపెట్టడం.

గ్రామ%-%వార్డు స్థాయిలో నిరంతర అవగాహన శిబిరాలు.

సైబర్ క్రైమ్ యూనిట్‌లకు శక్తివంతమైన పరికరాలు, శిక్షణ.

టీవీ/రేడియో/డిజిటల్ క్యాంపెయిన్‌ల ద్వారా రియల్ కేస్ స్టడీస్ ప్రచారం.

జర్నలిస్టుల ధర్మం:

ప్రతి కథను ప్రజల రక్షణ దృక్పథంతో రిపోర్ట్ చేయడం.

ఫేక్ అకౌంట్ల, స్కామ్ ప్యాటర్న్‌ను బయటపెడుతూ మార్గదర్శకాలు అందించడం.

చట్టపరమైన హక్కులు, ఫిర్యాదు విధానాలు ప్రజలకు స్పష్టంగా తెలియజేయడం.

మీడియా మౌనంగా ఉంటే ం మోసగాళ్లు గెలుస్తారు.

తెలంగాణ పోలీసులు ం సైబర్ రక్షణలో ఆదర్శం

1930 హెల్ప్‌లైన్ యొక్క ప్రాముఖ్యత

వేగవంతమైన ఫోరెన్సిక్ విశ్లేషణ

చురుకైన షీ టీమ్స్, రోజువారీ హెచ్చరికలు

గంటల్లో కేసులు ఛేదించే నైపుణ్యం

ఇవి కేవలం వ్యవస్థలు కాదు ం ప్రజల జీవాలతో నేరుగా సంబంధం ఉన్న కవచాలు.

ప్రతి పౌరుడు పాటించాల్సిన డిజిటల్ జాగ్రత్తలు

1. అపరిచిత లింకులు ఎప్పుడూ క్లిక్ చేయొద్దు.
2. అపరిచిత వీడియో కాల్స్‌కు నో చెప్పండి.
3. సోషల్ మీడియాలో అత్యధిక నమ్మకం పెట్టొద్దు.
4. "అద్భుత ఆఫర్" కనిపిస్తే నిశ్చయంగా సందేహించండి.
5. ఏ అనుమానం వస్తే వెంటనే 1930కు కాల్ చేయండి.
6. పిల్లల మొబై?? వినియోగాన్ని తల్లిదండ్రులు పర్యవేక్షించాలి.
7. డబ్బులు పంపేముందు వ్యక్తి/కంపెనీ వివరాలను చాలా జాగ్రత్తగా పరిశీలించండి.

డిజిటల్ ప్రపంచం రెండు వైపుల ఆయుధం

దాన్ని ఎలా వినియోగిస్తామో ం మన విజ్ఞతే నిర్ణయిస్తుంది. ప్రభుత్వాలు, పోలీసులు, జర్నలిస్టులు, తల్లిదండ్రులు, ప్రతి పౌరుడు కలిసి మాత్రమే ఈ మోసాల్ని ఆపగలము.

ը "మోసపు మాయలో పడితే%ొ% జీవితం అగ్నిపర్వతం." ం శ్రీశ్రీ

ఈ అవగాహన, జాగ్రత్త, సమిష్టి చైతన్యమే డిజిటల్ మోసాల నుండి సమాజాన్ని రక్షించే ఏకైక మార్గం.

మీడియా కోసం ం ప్రెస్ రీలీజ్

డిజిటల్ మోసాలపై అడ్డుకట్టకు తక్షణ చర్యలు కోరుతూ

అఖిల భారతీయ జర్నలిస్ట్ యూనియన్

రాష్ట్ర అధ్యక్షుడు వ్యాఖ్యలు

స్కూల్‌గురించి డిజిటల్ భద్రత, సైబర్ క్రైమ్ యూనిట్‌ల బలోపేతం అవసరం.

సోషల్ మీడియా షార్ట్ 1 లైనర్ ం హెష్‌ట్యాగ్స్

డిజిటల్ మోసాలు రోజుకు రూపం మార్చుకుంటున్నాయి ం అవగాహన లేకుంటే జీవితం దోపిడీ! తెలంగాణ పోలీసుల సేవకి నామస్కారం. ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించండి.

# మంత్రి సీతక్క ఇలాఖాలో...!

## పంచాయతీరాజ్ శాఖ నిర్లక్ష్యం...?

## "నూగురు వెంకటాపురంలో ఇంటి నెంబర్ ఎనిమిది నెలల నరకయాతన..!"

ములుగు జిల్లా ప్రతినిధి
నివాస్ న్యూస్ నవంబర్ 22:

"బాధ పంచితే బయటపడుతుంది నిజం" శ్రీశ్రీ

"నీతి విరుద్ధం నడుచువాడు నరరూప రాక్షసమే." వేమన

ములుగు జిల్లా నూగురు - వెంకటాపురంలో ఒక సాధారణ ఇంటి నెంబర్ కోసం పౌరుడు ఎనిమిది నెలలు తిరగాల్సి రావడం ప్రజలను ఆగ్రహానికి గురిచేసింది.

ఒక రోజు చేయాల్సిన పనిని ఎనిమిది నెలలు లాగేసిన పంచాయతీరాజ్ శాఖ ం చివరికి "కోర్టుకు వెళ్లండి" అని బాధితుడినే తప్పుబట్టడం మండలం మొత్తాన్ని కుదిపేసింది.

గ్రామ కార్యదర్శి ప్రవీణ్ నిర్లక్ష్యమే కేంద్రం

అధికారుల ఆదేశాలు ఉన్నా

బాధితుడి వినతులు ఉన్నా

మండల, జిల్లా స్థాయి సూచనలు ఉన్నా

ప్రవీణ్ మాత్రం

"రేపు ఎప్పుడో చూసుకుంటాం" అంటూ కాలయాపన.

చివరికి ఇచ్చిన రిపోర్ట్ ం "ది కేస్ టు కోర్ట్."

ఇది సేవా ధర్మమా?

లేక నిర్లక్ష్యానికి నిదర్శనమా?

అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

తెల్ల కాగితాలకి ప్రాధాన్యం - నిజమైన పత్రాలు పక్కన?

బాధితుడి అసలు పత్రాలు ఉన్నప్పటికీ, తెల్లకాగితపు రాతలకే విలువ ఇస్తూ అధికారులు వ్యవహరించారన్న అనుమానం ప్రజల్లో పెరిగింది.

"అధికారుల్లో ఒత్తిడా? లేక ఒప్పందమా?"

అనే చర్చ నూగురు నుంచి జిల్లా దాకా వెల్లువెత్తుతోంది.

ఈ నిర్లక్ష్యానికి శిక్ష ఉంటుందా? లేక మన్నించబడతారా?

ప్రజల సందేహం ఒక్కటే

"న్యాయం కోరిన పౌరుడు తిరగాలి

న్యాయం చేయని అధికారి పెరగాలా?"

ఇది జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది.

సీతక్క స్పందన - ఇప్పుడు రాష్ట్రం మొత్తం గమనిస్తోంది

పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పరిధిలోకి వస్తుంది.

అందుకే జిల్లా మొత్తంలో ఒకే ప్రశ్న

"సీతక్క ఈ నిర్లక్ష్యాన్ని కప్పి పుచ్చుతుందా?

లేక కఠిన చర్యలు తీసుకుంటుందా?"


ములుగు, వెంకటాపురం, నూగురు ం ప్రజలంతా ఆమె స్పందన కోసం ఎదురు చూస్తున్నారు.

ప్రజల గళం గట్టిగా వినిపిస్తోంది

"నిర్లక్ష్యపు అధికారిని మార్చండి

నిజాయితీగా పనిచేసేవారిని పెట్టండి"

వేమన చెప్పినట్లే




"అన్యాయం పెరిగితే అగ్నిలో పడును పతుకు."

ప్రగతిచెప్పే తెలంగాణకు ఇలాంటి నిర్లక్ష్యం మచ్చ

ఇది ఒక ఇంటి నెంబర్ సమస్య కాదు.

ఇది ప్రభుత్వ వ్యవస్థలో పెరుగుతున్ను

నిర్లక్ష్యం

బాధ్యతారాహిత్యం

సామాన్య పౌరుడిని చిన్నచూపు













## మత్స్య సహకార సంఘం భవన నిర్మాణానికి హామీ ఇచ్చిన మంత్రి వాకిటి శ్రీహరి



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలం.తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా ముదిరాజ్ సోదరుల యొక్క మత్స్య సహకార సంఘం భవన నిర్మాణానికి మాగనూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి మత్స్య సహకార సంఘం భవన శంకుస్థాపన చేసి పూర్తి చేసి ముఖ్యమంత్రి లేదా మంత్రిలను తీసుక వచ్చి ప్రారంభం చేయిస్తానని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మాగనూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్, మాగనూర్ మత్స్య సహకార సంఘం అధ్యక్షులు పూంజనూర్ ఆంజనేయులు, ఉపాధ్యక్షులు దండు ఆనంద్ , ప్రధాన కార్యదర్శి గడ్డం నరేష్ బివిఎన్ సంఘం డైరెక్టర్ దండు బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాల్లో సత్తా చాటిన విద్యార్థులకు సన్మానం. ఉపాధ్యక్షుడు పి.ఈ.టి.బి గోపాలం.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.తెలంగాణ రాష్ట్ర టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షుడు రాకేష్ అగ్రవాల్ ,ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ఉపాధ్యక్షుడు బి.గోపాలం ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా టెన్నికాయిట్ రింగ్ బాల్. అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19 నుండి 21 వరకు హనుమకొండ ఐడిఎల్ పాఠశాలలో జరిగిన 9వ రాష్ట్రస్థాయి జూనియర్ టెన్నికాయిట్ పోటీలలో మక్తల్ పట్టణంలోని కేరళ స్కూల్ బాలికలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం ,కోచ్ జుట్ల రాధిక ఆధ్వర్యంలో పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను,క్రీడా ప్రతిభను చాటి రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలలో మంజుల ఆరోస్థానం.వైష్ణవి ఏడో వస్తానం.పైజా.8వ స్థానం. అశ్విని తొమ్మిదవ స్థానం.చైత్ర10వ స్థానం మాళవిక 11వ స్థానం అనూష 12వ స్థానం సంపాదించి మెడల్ ,ప్రశంసా పత్రాలు పొందినట్లు పాఠశాల డైరెక్టర్ %వీ%. మీరా, ప్రిన్సిపల్ అజయ్యేష్ ఒక సంయుక్త ప్రకటనలో తెలుపుతూ, రాష్ట్రస్థాయిలో ప్రతిభను చాటిన ఏడు మంది రింగ్ బాల్ క్రీడాకారిణులను, అందుకు కృషి చేసిన కోచ్ జుట్లరాధికను ఈ నెల 22న పాఠశాలలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, డైరెక్టర్ మీరా, ప్రిన్సిపల్ అజయ్యేష్ , శోభన మేడం, ఘనంగా సన్మానించి అభినందించారు. పాఠశాల డైరెక్టర్ మీరా, ప్రిన్సిపల్ అజయ్ బి.గోపాలమును ఘనంగా సన్మానించి అభినందించి ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రస్థాయి టెన్నికైట్ క్రీడల్లో ప్రతిభను చాటిన బాలికలను జిల్లా అధ్యక్షురాలు బి. దీప, కోశాధికారి డి. రాము అభినందించారు. ఈ కార్యక్రమంలో అరుణ ,నరేందర్, ఉపాధ్యాయులకు విద్యార్థులు పాల్గొన్నారు.

## బొంకూరి రమేష్ వివాహానికి హాజరైన మంత్రి సీతక్క



**ములుగు నివాస్ న్యూస్ నవంబర్ 22**

ములుగు జిల్లాలో ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న బొంకురి మహేష్ వివాహానికి హన్మకొండ హంటర్ రోడ్డులోని డి కన్వెన్షన్ హాల్ లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క మంత్రి వెంట వరంగల్ మాజీ ఎంపీ పసునూరి దయాకర్ ,ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ , రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ జిల్లా నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎస్ జి ఎఫ్ ఐ అండర్-14 వాలీ బాల్ బాల్ ఉమ్మడి జిల్లా క్రీడా పాఠశాల కిన్నెరసాని లో ఎంపికలు

**క్రీడలు మానసిక ఉల్లాసానిస్తాయి: ఏటీడీఓ చంద్రమోహన్**



**నివాస్ న్యూస్ పాల్వంచ**

ఎస్ జి ఎఫ్ ఐ అండర్..14 వాలీ బాల్ బాల్ సెలెక్షన్ శనివారం గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాల కిన్నెరసాని నందు నిర్వహించారు. ఈ వాలీబాల్ క్రీడ ఎంపికలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి 32 బాలురు 32 మంది బాలికలు క్రీడాకారులు పాల్గొన్నారు.ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు ఈనెల 26 నుండి 28 తేదీ వరకు పెద్ద పల్లి లో జరుగు రాష్ట్రస్థాయి అండర్ 14 బాల బాలికల టోర్నమెంటులో పాల్గొంటారు.ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ ఐ సెక్రెటరీ నరేష్, ఏటీడీఓ చంద్రమోహన్,ఐటిడిఎ జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ బొల్లి గోపాల రావు,ఎ ఎస్ ఓ స్ వెంకట నారాయణ,ఎస్.నాగేశ్వరావు, క్రీడా పాఠశాల పీడీ యస్.బాల సుబ్రమణ్యం,పి.రాంబాబు పిడి ఎస్.కృష్ణ,వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఎస్.వీరభద్రం, యం.భద్రం వెంకటేశ్వర్లు, అంజయ్య,కవిత ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు క్రీడా పాఠశాల ఇంచార్జి హెచ్ ఎం శంకర్,కోచెస్ తదిరులు పాల్గొన్నారు.


## వైన్ షాపులు రోడ్డు పైన ఉండడం తో అనేక ప్రమాదాలు.

**మద్యం దుకాణాలు. మార్చాలని ఎక్సైజ్. ఎస్పై కి వినతిపత్రం అందజేత. ఏఐవైఎఫ్. ఎండి కుతుబ్**



నివాస్ న్యూస్ ప్రతినిధి అమరచింత మండల కేంద్రంలో గల వైన్ షాపును మార్చాలని అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ.కుతుబ్ ఆత్మకూరు ఎక్సైజ్ ఎస్పై కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ కుతుబ్ మాట్లాడుతూ అమరచింత మండలంలో వైన్ షాప్ రోడ్డుకు ఉండడం కారణంగా అనేక ప్రమాదాలు జరిగి ప్రజలు అంగవైకల్యంతో ఇబ్బంది పడుతున్నరని ప్రజల్ని దృష్టిలో పెట్టుకొని ఈ వైన్ షాప్‌ని ప్రధానరహదారిలోకాకుండాఇతర ప్రాంతంలో రద్దీ తక్కువగా ఉండే ప్రదేశంలో నడపాలని అలా మార్చి ప్రజలకు ఇబ్బంది కలవకుండా చూడాలని కోరారు

## విద్య కోసం ఆర్థిక సహాయం అందించిన చలవాది ప్రకాష్ మరియు ఆడేపు నాగరాజు



నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ : తల్లిదండ్రులు ఇద్దరూ లేని అజ్జు అనే ఈ అబ్బాయి అమ్మమ్మ పోషణలో పెరుగుతున్నాడు. అజ్జు సైకిల్ షాప్ లో పని చేసుకుంటూ ఓపెన్ గా టెన్త్ ఎగ్జామ్స్ రాసి పాస్ అయ్యాడు. పాల్వంచ లోని నీట్స్ ఐటిఐ లో జాయిన్ అయి ప్రిన్సిపల్ దేవీలాల్ గారి సహకారంతో పని చేసుకుంటూ చదువుకుంటున్నాడు.పరీక్ష ఫీజులు కట్టడానికి ఫీజు కట్టాల్సి వచ్చినప్పుడల్లా ఇబ్బంది పడుతున్నాను అని ఈ విషయం నా దృష్టికి తీసుకొని వచ్చాడు నీట్స్ ఐటిఐ ప్రిన్సిపాల్ దేవీలాల్ గారితో మాట్లాడి చాలావరకు ఫీజు తగ్గించి మిగతా ఫీజు ని నేను (చలవాది ప్రకాష్ ) మరియు నా మిత్రుడు ఆడెపు నాగరాజు ఇద్దరం కలిసి ఫీజు చెల్లించాము అని ఆ బాబుకు చదువు విషయంలో ఏ సహాయం కావాలన్నా చేస్తాము అని తెలియజేసారు.

## మాచర్ల శ్రీనివాసులకు భద్రత.



**తిరపతి నివాస్ న్యూస్ నవంబర్ 22**

పరకామణి కేసులో రిట్ పిటీషనర్ అభ్యర్థన మేరకు అలిపిరి పోలీసులు భద్రత. ఇంటి వద్ద గంట గంటకు రక్షక్, బ్లూకోట్ పోలీసుల నిఘా. శ్రీనివాసులు ఇంటికి ఉన్న సి సి కెమెరాలు కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం. శ్రీనివాసులు ఇంటికి వెళ్లి ధైర్యం చెప్పిన అలిపిరి పోలీసుల బృందం. ఫోన్ చేయగానే 24/7 స్పందిస్తాం....రక్షణ కల్పిస్తామంటూ..... అలిపిరి సీఐ రామకిషోర్.

## మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మంత్రి వాకిటి శ్రీహరి. కలెక్టర్ సిక్తా పట్నాయక్.

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.ఇందిరా మహిళా శక్తిలో భాగంగా మక్తల్ పట్టణం ప్రయివేట్ ఫంక్షన్ హాల్ లో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ

ఇందిరమ్మ చీరలను అందుకుంటున్న అక్కా చెల్లెల్లకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర మహిళలందరికి ఒక అన్నగా మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మన కోటి మంది ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచుతున్నాడన్నారు. మీకు ఇచ్చే నాణ్యమైన చీరలతో మాకు గౌరవం పెరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో బతుకమ్మ పేరుతో నాసిరకం చీరలు ఇచ్చారని విమర్శించారు. కాని మన సీఎం మాత్రం అలాంటి చీరలను కాకుండా మంచి నాణ్యమైన చీరలనే ఇస్తున్నాడన్నారు. మహిళలపై నిజమైన ప్రేమ ఎవరికి ఉన్నదో మీరే గుర్తెరగాలని హితవు పలికారు.ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల రాజ్యమని, ప్రధానమంత్రిగా ఇందిరమ్మ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని గుర్తు చేశారు. ఇందిరమ్మను ఆదర్శంగా తీసుకొని మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రాష్ట్రంలో మహిళల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు కరంటు రేవంత్ సారథ్యం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని తెలియజేశారు. మక్తల్ నియోజకవర్గంలో 3600 ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరు మీదనే మంజూరు



చేస్తున్నామని గుర్తు చేశారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఏ పండుగలకో సన్న బియ్యం తినకూడదనే ఉద్దేశంతో ప్రతి పేదవాడికి ప్రతి నెల 6 కిలోల సన్నబియ్యం రేషన్ షాపుల ద్వారా ఇస్తున్నామని తెలిపారు. హాస్టల్ పిల్లలకు డైట్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలను పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు ఇప్పించడం, పెట్రోల్ పంపుల నిర్వాహణ,, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటి అనేక వ్యాపారాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఇందిరా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు, పాఠశాలల్లో బాలికల కు స్కూళ్లు తెరిచిన వెంటనే స్కూల్ డ్రెస్సులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.డిసెంబర్ ఒకటవ తారీఖున 4500 కోట్ల బడ్జెట్ తో మక్తల్ నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేస్తున్నారని మంత్రి తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ పర్యటనను విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.

## కలెక్టరేట్ లోని విసి హాల్ లో నిర్వహించిన సమీక్షా సమావేశానికి ఎల్బి నగర్ జోనల్ కమీషనర్ హేమంత్, ఐఎఎస్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి కలెక్టర్ సమావేశమయ్యారు.....





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 22 జిల్లాలో తపాలా, రైల్వే శాఖలకు సంబంధించి ఉన్న భూసమస్యలను క్షేత్రస్థాయి పరిశీలన జరిపి త్వరితగతిన పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి తహసీల్దార్లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని విసి హాల్ లో నిర్వహించిన సమీక్షా సమావేశానికి ఎల్బి నగర్ జోనల్ కమీషనర్ హేమంత్, ఐఎఎస్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో గల తపాల, రైల్వే శాఖలకు సంబంధించిన భూ సమస్యలను, అదేవిధంగా నిర్మాణాలకు సంబంధించి భూ వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వారితో సమన్వయం చేసుకుంటు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తహసీల్దార్లను అదేశించారు. తపాల శాఖ ఉన్నతాధికారులు, రైల్వే శాఖ ఇంజనీరింగ్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొని భూ సమస్యలకు సంబంధించిన వివరాలను కలెక్టరుకు వివరించారు. కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం భూభారతి, సాదాబైనామ,రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు తహసీల్దార్ల ఆన్ లైన్ లాగిన్ లలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. కోర్టు కేసులకు సంబంధించి పిటిషన్లు వేసి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్తు శాఖకు సబ్ స్టేషన్ నిర్మించడానికి అవసరమైన స్థలాన్ని కేటాయించడానికి వారితో సహాకరించాలని కలెక్టరు ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా కాపాడాలని, సమస్యాత్మకమైన కేసులను తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటి కలెక్టర్లు మోక్షిత, బరిరా ఫరీద్, ఆర్డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు....

## ఏపీలో స్థానిక సమరానికి సన్నాహాలు?

**అమరావతి నివాస్ న్యూస్ నవంబర్ 22**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలం నెలకొంది. ఈ నెలలో లేదా వచ్చే నెలలో ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ విడుదల చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. మరోవైపు ఏపీలోనూ స్థానిక సంస్థల ఎన్నికలకు నగరా మోగించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమ తెలుస్తుంది స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం నుంచి సంకేతాలు వెలువడుతున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం అందుకు ఏర్పాట్లు చేస్తోంది. 175 అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల జాబితాలు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాల యం నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘం తీసుకుంది. వీటి నుంచి మున్సిపల్, పంచా యతీల వారీగా ఓటర్ల జాబితాలు సిద్ధం చేయనున్నారు. ఇందుకోసం మున్సిపల్, పంచాయతీల్లో మాస్టర్ ట్రైనీలకు శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేసిన వెంటనే ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలన్న యోచనతో ఎన్నికల సంఘం ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ నీలం సాహినిని పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి నారాయణ శుక్రవారం కలవడం ప్రాధాన్యం సంచరించుకుంది, వైసీపీ ప్రభుత్వం హయాంలో ఏపీలో 2021 ఫిబ్రవరి, ఏప్రిల్ నెలల్లో స్థానిక సం స్థల ఎన్నికలు జరిగాయి. దీంతో గ్రామ పంచాయతీల పదవీకాలం వచ్చే ఏడాది ఏప్రిల్ 2వ తేదీతో ముగియనుంది. మున్సిపల్ ఎన్నికల గడువు వచ్చే ఏడాది మార్చి 17వ తేదీతో ముగియనుంది. ఇక ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల గడువు సెప్టెంబర్ 3, 4 తేదీల్లో ముగియ నుంది. పంచాయతీల విలీనానికి సంబంధించిన క్లియరెన్స్ ఈ నెలాఖరుకు వచ్చే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేసిన తర్వాత నోటిఫికేషన్ ఇచ్చే ఆలోచనలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఉంది. ప్రస్తుతం ఎన్నికల నిర్వహణకోసం రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద 1.20వేల బ్యాలెట్ బాక్స్ లు ఉన్నాయి. అదనంగా మరో లక్ష బ్యాలెట్ బాక్సులు ఇతర రాష్ట్రాల



నుంచి తెప్పించే ఆలోచన లో ఎస్ఈసీ ఉంది. అదేవిధంగా ఎన్నికల నిర్వహణకోసం పంచా యతీరాజ్, మున్సిపల్ శాఖ నుండి అదనపు సిబ్బందిని ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రభుత్వా న్ని కోరనుంది. ఇదిలాఉం టే.. రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధత లేకుండా ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ లేఖలపై ప్రభుత్వం నుంచి అధికారికంగా ఇంకా సమాధానం రాలేదు. దీంతో రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రతిపాదనల ప్రకారం.. డిసెంబర్ నెలలో ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపించడం లేదు. రిజర్వేషన్లకు సంబంధించిన ప్రక్రియ పూర్తికి నెలన్నర సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు.పంచాయతీమున్సిపల్ ప్రస్తుత పాలకవర్గాల పదవీకాలం ముగిశాకే ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయి.

ఫిబ్రవరి నెలాఖరుకు రిజర్వేషన్ల ప్రక్రియను ప్రభుత్వం పూర్తిచేస్తే.. వచ్చే ఏడాది మార్చిలో ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇవ్వనుంది. ఏప్రిల్ మొదటి వారంలో ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి.

## లేబర్ కోడ్‌ల నోటిఫై ప్రతుల దహనం

సత్తెనపల్లి : కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను అమలులోకి తేవడాన్ని సత్తెనపల్లి మున్సిపల్ కార్మికులు తీవ్రంగా ఖండించారు.ఈ మేరకు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట లేబర్ కోర్టు అమలు ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ జె.రాజకుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్మికుల హక్కులపై దాడి చేస్తూనే ఉందని, కార్మికులుపోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు ప్రతికూలమైన నాలుగు లేబర్ కోర్టులను తెచ్చిందని విమర్శించారు.

## ముగిసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒక రోజు హైదరాబాద్ పర్యటన



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 22**

బేగంపేట ఎయిర్ పోర్ట్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు వీడుకోలు పలికిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ,సీఎం రేవంత్ రెడ్డి ,మంత్రి పొన్నం ప్రభాకర్,మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ,ఉన్నతాధికారులు

## మహిళా సంఘాలకు తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క చీరల పంపిణీ



**ములుగు నివాస్ న్యూస్ నవంబర్ 22**

శనివారం తాడ్వాయి మండలంలోని రైతు వేదికలో మండల పరిధిలోని మహిళా సంఘాలకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి లతో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం తాడ్వాయి మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 120 సంఘాలకు ఎనిమిది కోట్ల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క అందచేశారు. అనంతరం తాడ్వాయి మండల పరిధిలోని 11 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ/ షాది ముభారక్ చెక్కులను మంత్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, కళ్యాణ లక్ష్మీ/ షాది ముభారక్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన లంబాడీ సంఘాల జేఏసీ వైస్ చైర్మన్‌గా లావుడియా ప్రసాద్ నాయక్ ఏకగ్రీవ ఎన్నిక

**నియామక పత్రాలు అందజేసిన జేఏసీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్**





**నివాస్ న్యూస్ కొత్తగూడెం (హేమశ్రీ జిల్లా ప్రతినిధి)**

స్థానిక కొత్తగూడెం క్లబ్ నందు జుంకీలాల్ నాయక్ అధ్యక్షతన శనివారం జరిగిన కార్యవర్గ సమావేశంలో గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైస్ చైర్మన్‌గా లావుడియా ప్రసాద్ నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ చేతుల మీదగా ఆయన నియామక పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా లావుడియా ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ.. జిల్లాలో లంబాడి సమాజంపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టేందుకు,శక్తివంచన లేకుండా కృషి చేస్తానని..తన పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ బంజారా జాతి సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తానని ప్రసాద్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శి రాంబాబు నాయక్,దేవిలాల్ నాయక్, లాలు నాయక్,జాయింట్ సెక్రటరీ బానోత్ శ్రీనివాస్ నాయక్,మంగీలాల్ నాయక్, లావూరి శ్రీనివాస్ నాయక్, శీను నాయక్, వెంకట్ నాయక్, వివిధ లంబాడి సంఘాల నాయకులు,ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేష్



**పుట్టపర్తి నివాస్ న్యూస్ నవంబర్ 22**

పుట్టపర్తి శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తో కలిసి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా శతజయంతి వేడుకల్లో పాల్గొనేందుకు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న ద్రౌపది ముర్ముకు సీఎం చంద్రబాబునాయుడుతో కలిసి మంత్రి నారా లోకేష్ ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రశాంతి నిలయానికి చేరుకుని సాయి కుల్వంత్ మందిరంలో సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పూర్ణచంద్ర ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరయ్యారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఆదివాసీ మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం 'శ్రీ సత్యసాయి ఆదివాసీ మహిళా స్వాస్థ్య స్వశక్తీకరణ్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా "శ్రీ సత్యసాయి యూనివర్సల్ టార్చ్ ఫర్ పీస్" జ్యోతిని వెలిగించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ నిమిష్ పాండ్యా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేష్



**పుట్టపర్తి నివాస్ న్యూస్ నవంబర్ 22**

పుట్టపర్తి శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తో కలిసి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా శతజయంతి వేడుకల్లో పాల్గొనేందుకు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న ద్రౌపది ముర్ముకు సీఎం చంద్రబాబునాయుడుతో కలిసి మంత్రి నారా లోకేష్ ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రశాంతి నిలయానికి చేరుకుని సాయి కుల్వంత్ మందిరంలో సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పూర్ణచంద్ర ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఆదివాసీ మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం 'శ్రీ సత్యసాయి ఆదివాసీ మహిళా స్వాస్థ్య స్వశక్తీకరణ్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా "శ్రీ సత్యసాయి యూనివర్సల్ టార్చ్ ఫర్ పీస్" జ్యోతిని వెలిగించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ నిమిష్ పాండ్యా తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన.



**పుట్టపర్తి నివాస్ న్యూస్ నవంబర్ 22**

ఉదయం విజయవాడ నుంచి పుట్టపర్తికి వెళ్లనున్న సీఎం చంద్రబాబు.. ఉదయం 10.30 గంటలకు రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలకనున్న సీఎం చంద్రబాబు. రాష్ట్రపతితో కలిసి శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొననున్న సీఎం.. మధ్యాహ్నం పుట్టపర్తి విమానాశ్రయంలో రాష్ట్రపతికి వీడ్కోలు పలకనున్న సీఎం చంద్రబాబు. మధ్యాహ్నం ఉపరాష్ట్రపతికి స్వాగతం పలకనున్న సీఎం చంద్రబాబు. సాయంత్రం శ్రీ సత్యసాయి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవం.. స్నాతకోత్సవానికి ఉపరాష్ట్రపతితో కలిసి హాజరుకానున్న సీఎం చంద్రబాబు. రాత్రికి పుట్టపర్తిలోనే బస చేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. రేపు ఉదయం శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొననున్న సీఎం. రేపు మధ్యాహ్నం పుట్టపర్తి నుంచి ఉండవల్లికి తిరిగిరానున్న సీఎం.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం.

**మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతీ.**
**ఇంటింటికి ఇందిరమ్మ చీర**
**ఇందిరమ్మ ఉక్కు సంకల్పం ప్రతి మహిళలో ఉండాలి**
**ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరాలి**

**ములుగు నివాస్ న్యూస్ నవంబర్ 22**



ములుగు, వెంకటాపూర్, గోవిందరావు పేట తాడ్వాయి మండలాల్లో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క. ప్రజా ప్రభుత్వం రాష్ట్రం లోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదని, ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మహిళా ఉన్నతి – తెలంగాణ ప్రగతీఅని, మహిళలు వ్యాపార రంగంలో రాణించడానికి వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. శనివారం ములుగు, వెంకటాపూర్, గోవిందరావు పేట తాడ్వాయి మండలాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లతో కలిసి మంత్రి సీతక్క మహిళా సంఘాలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు. అనంతరం ములుగు మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 370 సంఘాలకు నలభై ఆరు కోట్ల యాభై లక్షల రూపాయల ఋణాల చెక్కను అందచేయడంతో పాటు 38 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ చెక్కులను మంత్రి అందచేశారు. అనంతరం వెంకటాపూర్ మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 195 సంఘాలకు ఇరువై ఆరు కోట్ల యాభై లక్షల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క అందచేశారు. అనంతరం వెంకటాపూర్ మండల పరిధిలోని 43 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ/ షాది ముభారక్ చెక్కులను మంత్రి అందచేశారు. అనంతరం గోవిందరావు పేట మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 283 సంఘాలకు ఇరువై తొమ్మిది కోట్ల ఎనభై ఆరు లక్షల యాభై వేల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క అందచేశారు. అనంతరం తాడ్వాయి మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 120 సంఘాలకు ఎనిమిది కోట్ల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క అందచేశారు. అనంతరం తాడ్వాయి మండల పరిధిలోని 11 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ/ షాది ముభారక్ చెక్కులను మంత్రి అందచేశారు. ఈ సందర్భలాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళ లేనిదే సృష్టి లేదని, మహిళలు ఎక్కడ పూజిస్తారో అక్కడ దేవతలు వెలుస్తారని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు వారిని గౌరవించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ ఫలాలను ప్రవేశ పెడుతున్నారని వివరించారు. మహిళా సంఘాల గ్రూపులోని ప్రతి మహిళను గుర్తించడానికి ప్రత్యేక చీరలను పంపిణీ చేస్తున్నామని, సిరిసిల్లలో నేత కార్మికులచే తయారు చేయించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలను ఆహ్వానించడానికి చీరే సారే తో ఆహ్వానం పలుకుతామని అదే తరహాలో సంఘంలో చేర్చడానికి చీరలతో ఆహ్వానం పలుకుతున్నామని తెలిపారు. రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులు 25 రకాల వ్యాపారాలు చేసుకోవడానికి వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నామని, మహిళలు సంతోషంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం సంతోషంగా ఉంటుందని తెలిపారు. ఆకాశంలో సగభాగం మహిళలే ఉండగా మన నియోజకవర్గాలలో సైతం సగభాగం మహిళలు ఉన్నారని అన్నారు. తనకు సోదరులు ఎవరు లేరని నియోజకవర్గంలోని మహిళలు, పురుషులే అక్క చెల్లెల్ని అన్నదమ్ములని, నియోజకవర్గమే తన కుటుంబమని తెలిపారు. వచ్చే సంవత్సరం మార్చి 8వ తేదీ లోపు ప్రతి మహిళకు చీరలను అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సీతక్క సూచించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిర మహిళా శక్తి సంఘాలను బలోపేతం చేయాలని ప్రభుత్వం ఏర్పాటైన మొదటి రోజు నుంచి కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేయాలని సంకల్పించుకున్నారని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంఘాలలో మొత్తం 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని , రాబోయే రోజుల్లో సంఘాలలో కోటి మందిని పెంచి వారిని కోటీశ్వరులను చేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించుకుందని అన్నారు. ప్రస్తుతం మహిళలు కాలంతో పోటీ పడడమే కాకుండా అన్ని రంగాలలో అభివృద్ధిలో ఉన్నత స్థానాలలో ఉన్నత అధికారులలో తమ ఉనికిని చాటుకుంటున్నారని అటెండర్ నుంచి కలెక్టర్ వరకు కూడా మహిళ అధికారులు పని చేస్తున్నారని అన్నారు. వార్డ్ మెంబర్ నుంచి మంత్రులుగా రాష్ట్రపతి వరకు మహిళలు చరిత్రను తిరగరాస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిర మహిళా శక్తి సంఘాల ద్వారా ఇందిరమ్మ చీరలను ఇవ్వడం జరుగుతుందని , గతంలో మహిళలు కేవలం వంటింటికి మాత్రమే పరిమితమై ఉండేవారని వారిపై అనేక ఆంక్షలు ఉండేవని ప్రస్తుత కాలంలో మహిళలు అన్ని రంగాలలో ముందుకు పోవడమే కాక కోట్ల రూపాయలను వ్యాపారాలను కూడా నిర్వహిస్తున్నారని తెలంగాణలో ఒక మహిళా సంఘానికి గరిష్టంగా 20 లక్షల రూపాయల రుణ సదుపాయం కల్పించి వారిని ఆర్థికంగా వ్యాపార రంగాలలో తెలంగాణ ప్రభుత్వం ముందుకు తీసుకుపోతుందని తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను గౌరవించాలి, మహిళల్ని కాపాడాలి, మహిళలను ఆర్థికంగా ఎదిగించే విధంగా సహాయం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇన్సూరెన్సులు, వంటి అనేక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. మహిళా సంఘ సభ్యులను ఎక్కడికి వెళ్లినా గుర్తుపట్టే విధంగా వారికి ప్రత్యేకంగా డ్రెస్ కోడ్ విధానాన్ని ఏర్పాటు చేశామని ఈ నేపథ్యంలోని గత సంవత్సరం నరకాలం పాటు సిరిసిల్ల నేత కార్మికులతో నేయించిన చీరాలను పంపిణీ చేయడం జరుగుతుందని దీని ద్వారా నేత కార్మికులకు కూడా ఉపాధి అందుతుందని అన్నారు. ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని అదేవిధంగా మహిళా సంఘం సభ్యులకు అదే బస్సులకు యజమానులు కూడా చేసిందని, మహిళలకు పెట్రోల్ బంకులు ఇందిరా శక్తి క్యాంటీన్, వడ్డీ లేని రుణాలు, ఈవెంట్ మేనేజ్మెంట్ ఈ విధంగా సుమారుగా 20 నుంచి 25 రకాల వ్యాపారాలను మహిళలకు అందుబాటులోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. తెలంగాణలో చీరల పంపిణీ కార్యక్రమం ద్వారా మహిళలు ఎంతో సంతోషంగా ఉన్నారని , ఒక కుటుంబంలో మహిళ సంతోషంగా ఉంటే ఆ కుటుంబం సభ్యులు అందరూ సంతోషంగా ఉంటారని తెలంగాణ ప్రభుత్వం అందరి సంతోషాన్ని ఎల్లప్పుడూ కోరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ చైర్మన్ రవీందర్ రెడ్డి, పిఎస్ సి ఎస్ చైర్మన్లు సత్తి రెడ్డి, రాములు, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, ఏ పి డి శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 11 ఏళ్లుగా ఉపాధ్యాయులకు ఆర్థిక సహాయం : మాజీ చైర్మన్ చంద్రారెడ్డి వినూత్న సేవ


నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం, నవంబర్ 22 నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల అభ్యున్నతి కోసం స్థానిక మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి గత 11 సంవత్సరాలుగా వినూత్న సేవా కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తున్నారు.

సహాయ వివరాలు:

నాగారంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ మరియు ప్రైమరీ స్కూల్‌లలో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులకు ఆయన ప్రతి నెలా రూ. 13,000 చొప్పున వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ఈ నిధులు ఉపాధ్యాయుల జీతభత్యాల కోసం వినియోగపడుతున్నాయి.

పరిపాలన దినోత్సవంలో పర్యవేక్షణ

శనివారం రోజున పాఠశాలలో నిర్వహించిన పరిపాలన దినోత్సవ



కార్యక్రమంలో ఈ సేవా కార్యక్రమాన్ని మాజీ నాయకులు పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమానికి హాజరైన వారిలో:

మాజీ కౌన్సిలర్: శ్రీనివాస్ గౌడ్

నాయకులు: నక్క కిషోర్ గౌడ్, మెరుగు శ్రీనివాస్ రెడ్డి, రామక్కపేట రవీందర్ రెడ్డి

వారు విద్యా కార్యక్రమాలను క్షుణ్ణంగా పరిశీలించి, పాఠశాల యాజమాన్యానికి అవసరమైన సూచనలు అందించారు.

పాఠశాల హెడ్ మాస్టర్ రాములు, పీటీ గురువు, ఉపాధ్యాయులు పాండురంగారావు సహా పాఠశాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని, దీనిని విజయవంతం చేశారు. విద్యా రంగానికి చంద్రారెడ్డి అందిస్తున్న ఈ నిరంతర సేవలు నిజంగా ఆదర్శనీయమని ఉపాధ్యాయులు ఈ సందర్భంగా అభినందించారు.

## పుస్తక మహోత్సవాన్ని వినియోగించుకోవాలి

పార్వతీపురం: ఈ నెల 25 నుంచి పార్వతీపురంలో నిర్వహించే పార్వతీపురం మన్యం పుస్తక మహోత్సవాన్ని (పిఎంపిఎం) సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఎన్.ప్రభాకర్‌రెడ్డి జిల్లా వాసులకు పిలుపునిచ్చారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యాన పార్వతీపురంలో ఈ నెల 25 నుంచి డిసెంబర్ ఐదో తేది వరకు నిర్వహించే పుస్తక మహోత్సవం–2025 పోస్టర్‌ను శనివారం కలెక్టరేట్‌లో జెసి యశ్వంత్‌కుమార్‌రెడ్డి, డిఆర్‌ఒ కె.హేమలత, డిఎంహెచ్‌ఒ కె.భాస్కరరావు, డిసిహెచ్‌ఎస్ జి.నాగ భూషణరావుతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనాన్ని అలవర్చుకుని సృజనాత్మకత, ఆలోచనా శక్తి పెంపొందించు కోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత గంటేడ గౌరునాయుడు, విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ సభ్యులు కిరణ్, శ్రీనివాస్, పుస్తక మహోత్సవం వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.పండగ వాతావరణంలో.. పార్వతీపురం మన్యం పుస్తక మహోత్సవంలో పుస్తకాలతో పాటు సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్ ప్రదర్శనలతో పండగ వాతావరణం నెలకొంటుందని విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ కోఆర్డినేటర్ కిరణ్ తెలిపారు. స్థానిక ఎన్‌జిఒ హోంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుస్తక మహోత్సవం లక్ష్యాలు, కార్యక్రమాల వివరాలు వెల్లడించారు.

## ప్రజా వైద్యం.. ప్రజల హక్కు

పార్వతీపురం టౌన్ : ప్రజా వైద్యం ప్రజల హక్కని, ఆ హక్కును టిడిపి కూటమి ప్రభుత్వం ప్రయివేటు పరం చేస్తోందని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు మండిపడ్డారు. శనివారం పట్టణంలోని సౌందర్య థియేటర్ రోడ్డు కూడలి వద్ద ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పిపిపి పేరుతో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రయివేటుపరం చేసేందుకు కంకణం కట్టుకుందని దుయ్యబట్టారు. దీన్ని వ్యతిరేకిస్తూ వైసిపి చేపడుతున్న సంతకాల సేకరణ ఉద్యమానికి ప్రజలంతా మద్దతివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హిడ్మా ఎన్ కౌంటర్ పై కేంద్ర కమిటీ ప్రతినిధి అభయ్ లేఖ!



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 22

మారేడుమిల్లి ఎన్‌కౌంటర్లపై మావోయిస్టు కేంద్ర కమిటీ శుక్రవారం సాయంత్రం లేఖ విడుదల చేసింది. పోలీసులు నిరాధులపై బూటకపు ఎన్ కౌంటర్లు చేశారంటూ మావోయిస్టు సెంట్రల్ కమిటీ ప్రతినిధి అభయ్ లేఖ రాశారు. ఎన్ కౌంటర్లను నిరసిస్తూ రేపు 23వ తేదీన దేశ వ్యాప్తంగా నిరసన దినంగా పాటించాలని పిలుపునిచ్చారు. మావోయిస్టు అగ్రనేతలు హిడ్మ, ఏవోబీ రీజినల్ కమిటీ సభ్యులు రాజే, టెక్ శంకర్ సహా పలువురిని పట్టుకొని ఫేక్ ఎన్ కౌంటర్లు చేశారని ఆరోపించారు. విజయవాడలో నిరాయు ధంగా ఉన్న వారిని పట్టుకొని మట్టుబెట్టి ఎన్ కౌంటర్ల కథ అల్లారని పేర్కొన్నారు. విప్లవోద్యమం లో కొనసాగి శత్రువుకు తలవంచకుండా ప్రాణాలర్పించిన వారికి మావోయిస్టు పార్టీ శ్రద్ధాంజలి ఘటిస్తుందని చెప్పారు. మావోయిస్టు అగ్రనేత హీడ్మా ను ఒక దుర్మార్గుడిగా పాలకవర్గ మీడియా ఎంతో కాలంగా చిత్రకరిస్తున్నారని అభయ్ విమర్శించారు. హెడ్మాను హత్య చేశాక ఈ ప్రచారాన్ని మరింత ఉధృతం చేశారన్నారు. ఎంతగా విష ప్రచారాలు చేసిన ప్రజల హృదయాలలో హీడ్మా, స్థానం చెరిగిపోనిదని భగత్ సింగ్,కొమరం భీమ్, గుండాదూర్, గెండ్ సింగ్, అల్లూరి సీతారామరాజు లాగే హీడ్మా,చరిత్రలో నిలిచిపోతారన్నారు.

# భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు పుట్టపర్తి చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



పుట్టపర్తి నివాస్ న్యూస్ నవంబర్ 22

పుట్టపర్తి విమానాశ్రయంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు స్వాగతం పలికిన సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్, ఇతర ప్రజాప్రతినిధులు ప్రశాంతి నిలయంలో జరిగే భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో పాల్గొననున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో పాల్గొననున్న సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సాయంత్రం శ్రీసత్యసాయి యూనివర్సిటీ 44వ స్నాతకోత్సవానికి హాజరుకానున్న ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ స్నాతకోత్సవంలో పాల్గొననున్న సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్


# నారా లోకేష్ కి స్వాగతం పలికిన ఎమ్మెల్యే అమిలినేని



పుట్టపర్తి నివాస్ న్యూస్ నవంబర్ 22

సత్యసాయి బాబా శత జయంతి వేడుకల కోసం పుట్టపర్తి చేరుకున్న విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ని విమానశ్రయంలో మంత్రులు, ఎంపీలు, సహచర ఎమ్మెల్యేలతో కలసి స్వాగతం పలికిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు .


# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజోలు పర్యటన పై కలెక్టర్ సమీక్ష..




అమలాపురం నివాస్ న్యూస్ నవంబర్ 22

అమలాపురం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నెల 26వ తేదీ రాజోలు నియోజకవర్గాన్ని పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. పర్యటనలో భాగంగా శివకోడు హెలిప్యాడ్‌కు చేరుకుని కేసనపల్లి%-

# నాగారం శ్రీనివాస్ నగర్‌లో ఘనంగా అయ్యప్ప పూజ



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం, నవంబర్ 22 నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో అయ్యప్ప స్వామి వారి పూజ కార్యక్రమం శనివారం రోజున అత్యంత భక్తి శ్రద్ధలతో మరియు వైభవంగా జరిగింది. ఈ పూజా కార్యక్రమాన్ని అన్నం రాజు హృదయ్ కుమార్ స్వామి నిర్వహించారు. నాయకుల హాజరు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. హాజరైన వారిలో నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు: ముప్పు శ్రీనివాస్ రెడ్డి టీజేఎస్ అధ్యక్షులు: చిట్యాల శ్రీనివాస్ రెడ్డి గురుస్వామి: బిక్షపతి గురుస్వామి నాయకులు: అన్నం రాజు శ్రీనివాస్, అన్నం రాజు సురేష్, కందాడి శ్రీనివాస్ రెడ్డి, సాయిలు, భద్రు నాయక్ తదితరులు ఉన్నారు.

భక్తి తరంగాలతో మునిగిన ప్రాంతం

ఈ పూజకు కాలనీవాసులు, అయ్యప్ప స్వాములు మరియు అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భక్తుల భజనలు, హారతులతో ఆ ప్రాంతం మొత్తం భక్తి తరంగాలతో నిండిపోయింది. భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# పాలకొల్లుమంత్రి నిమ్మల రామానాయుడు మీడియా సమావేశం.




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 22

గోదావరి జలాల్లో 45 టీఎంసీలను గతంలో తెలంగాణ సీఎం కోరారు గోదావరి జలాల్లో వాటా కాకుండా మొత్తం కోరితే జగన్ వ్యతిరేకించలేదు. 2020 అక్టోబర్‌లో అపెక్స్ కౌన్సిల్ సమావేశం జరిగింది.. ఏపీ ప్రాజెక్టుల నీటి వాడకంపై పున:సమీక్ష చేయాలని కేసీఆర్ కోరారు. అపెక్స్ కౌన్సిల్ భేటీలో జగన్ మౌనంగా ఉండి రాష్ట్రానికి అన్యాయం చేశారు. కృష్ణా జలాల ట్రైబ్యునల్-2 గెజిట్ నోటిఫికేషన్ 2023లో విడుదలైంది.. అపెక్స్ కౌన్సిల్ భేటీలో నిర్ణయం ఆమోదానికి మూడేళ్లు పట్టింది. అపెక్స్ కౌన్సిల్ భేటీ తర్వాత మూడేళ్లపాటు జగన్ పట్టించుకోలేదు : మంత్రి నిమ్మల రామానాయుడు

# హైదరాబాద్ సినిమాల పైరసీ ఐబొమ్మ రవిపై ఆర్జీవీ కీలక వ్యాఖ్యలు.



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 22

రవిని రాబిన్‌హుడ్‌తో పోల్చడాన్ని తప్పుబట్టిన ఆర్జీవీ రాబిన్‌హుడ్ హీరో కాదు పైరసీదారులే కాదు. పైరసీ చూసేవాళ్లు కూడా నేరస్థులే. పైరసీని చూసే 100 మందిని అరెస్టు చేయాలి.. అరెస్టు చేసి పేర్లు బయటపెట్టాలి. పైరసీ సమస్యకు భయం ఒక్కటే పరిష్కారం.. నైతిక విలువలు పనిచేయవు. టికెట్ ధరలు అధికంగా ఉన్నాయని పైరసీ చేయడం సరికాదు. కార్లు, గోల్డ్ ధరలు ఎక్కువగా ఉన్నాయని లూటీ చేయలేం కదా? దర్శకుడు రాంగోపాల్ వర్మ

# హైదరాబాద్ బెట్టింగ్ యాప్స్ ప్రచారం కేసు.



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 22

మధ్యాహ్నం సీఐడీ విచారణకు హాజరుకానున్న మంచు లక్ష్మి. ఇప్పటికే మంచు లక్ష్మిని ప్రశ్నించిన ఈడీ అధికారులు. బెట్టింగ్ కేసులో ఇప్పటివరకు 22 మంది స్టేట్‌మెంట్లు నమోదు చేసిన సీఐడీ. త్వరలో సన్నీ యాదవ్, రీతు చౌదరిని ప్రశ్నించనున్న సీఐడీ.

# రూ.29 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన : నాగారంలో డ్రైనేజీ, సీసీ రోడ్ల ప్రారంభం



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం, నవంబర్ 22 నాగారం మున్సిపాలిటీ పరిధిలో రూ. 29 లక్షల వ్యయంతో చేపట్టనున్న ముఖ్యమైన అభివృద్ధి పనులకు శనివారం రోజున లాంఛనంగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ పనులు స్థానికులకు మెరుగైన మౌలిక వసతులను అందించనున్నాయి. ప్రారంభించిన పనులు వివరాలు గోధుమకుంట పారిజాత కాలనీ: పని: డ్రైనేజీ పనులు వ్యయం: రూ. 22 లక్షలు సాహితీ హరహర కాలనీ: పని: సీసీ రోడ్ నిర్మాణం వ్యయం: రూ. 7 లక్షలు కార్యక్రమాల్లో పాల్గొన్న నాయకులు ఈ రెండు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, గోధుమకుంట మాజీ ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. అదేవిధంగా, ఈ కార్యక్రమంలో హాజరైన ఇతర ముఖ్య నాయకులు:

గోధుమకుంట మాజీ వార్డు సభ్యులు: చీర శేఖర్
కీసర మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు: సుమతి
పారిజాత కాలనీ అధ్యక్షులు: వెంకట శివ రెడ్డి
సాహితీ హరహర కాలనీ అధ్యక్షులు: శ్రీనివాస్
నాయకులు: వెంకట్, కిరణ్ గౌడ్ తదితరులు.

ఈ సందర్భంగా కాలనీవాసులు పెద్ద ఎత్తున హాజరై ప్రారంభోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేశారు. అభివృద్ధి పనులు ప్రారంభమైనందుకు స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేసి, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సత్యసాయి సేవలు చిరస్మరణీయం రాష్ట్రపతి ముర్ము, సీఎం చంద్రబాబు

**పుట్టపర్తిలో సత్యసాయి శత జయంతి వేడుకలు**
**ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**
**మానవ సేవే మాధవ సేవ అని బాబా చాటారన్న ముర్ము**
**బాబా బోధనలు ప్రపంచ శాంతికి దోహదపడతాయన్న సీఎం చంద్రబాబు**
**మానవ సేవలో సత్యసాయి ట్రస్ట్ ఆదర్శనీయమన్న నేతలు**
**ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ కార్యక్రమం ప్రారంభం**

పుట్టపర్తి నివాస్ న్యూస్ నవంబర్ 22



శ్రీ సత్యసాయి బాబా నిరంతరం బోధించిన సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ వంటి మార్గాలు అనుసరణీయమని, లోక కల్యాణం కోసమే ఆయన పాటుపడ్డారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. పుట్టపర్తిలో జరుగుతున్న సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుతో కలిసి ఆమె సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. అంతకుముందు విమానాశ్రయంలో రాష్ట్రపతికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, ఇతర అధికారులు ఘన స్వాగతం పలికారు.

లోక కళ్యాణమే సత్యసాయి లక్ష్యం: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ఈ వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. "సత్యసాయి జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం నా భాగ్యం. 'మానవ సేవే మాధవ సేవ' అని నమ్మిన మహానుభావుల్లో ఆయన అగ్రగణ్యులు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ జాతి నిర్మాణం కోసం విశేష కృషి చేస్తోంది. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశం కోసం పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. 1969 నుంచే మహిళా సంక్షేమానికి బాబా ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు.

బాబా బోధనలు ప్రపంచ శాంతికి మార్గం: సీఎం చంద్రబాబు

సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "'లవ్ ఆల్.. సర్వ్ ఆల్' అనేదే బాబా సిద్ధాంతమని, ఆయన ప్రవచించిన పంచ సూత్రాలు పాటిస్తే ప్రపంచం శాంతితో వర్ధిల్లుతుందని అన్నారు. "సత్యసాయి బాబాతో నాకు మంచి అనుబంధం ఉంది. తాగునీటి ప్రాజెక్టుల కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టడానికైనా ఆయన సిద్ధపడ్డారు. ఆయన స్ఫూర్తితో భక్తులు పెద్ద ఎత్తున విరాళాలిచ్చి ఆ ప్రాజెక్టులను పూర్తి చేశారు" అని గుర్తుచేసుకున్నారు. సత్యసాయి ట్రస్ట్ 140 దేశాల్లో 2 వేలకు పైగా శాఖలతో, 7.50 లక్షల మంది వాలంటీర్లతో సేవలందించడం అద్భుతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'సత్యసాయి ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ ప్రోగ్రాం'ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఐబొమ్మ రవి దమ్మున్నోడు దమ్ముంటే సైబర్ నేరాలు ఆపండి సజ్జనార్‌కు తీన్మార్ మల్లన్న సవాల్

**ఐబొమ్మ రవి అరెస్టు వ్యవహారానికి రాజకీయ రంగు**
**సీపీ సజ్జనార్‌ను లక్ష్యంగా చేసుకుని తీన్మార్ మల్లన్న తీవ్ర వ్యాఖ్యలు**
**రవి దమ్మున్నోడని, సజ్జనార్‌వి ఫేక్ ఎన్‌కౌంటర్లు అని ఆరోపణ**
**మల్లన్న వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు**

హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 22



పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవి అరెస్ట్ వ్యవహారం అనూహ్యంగా రాజకీయ మలుపు తీసుకుంది. ఈ అరెస్టుపై కాంగ్రెస్ బహిష్కృత నేత తీన్మార్ మల్లన్న చేసిన సంచలన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్‌ను లక్ష్యంగా చేసుకుని ఆయన చేసిన తీవ్ర ఆరోపణలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఐబొమ్మ రవి దమ్మున్నవాడని, అందుకే అతనికి ప్రజల మద్దతు ఉందని తీన్మార్ మల్లన్న అన్నారు. "వంద రూపాయల టికెట్‌ను వేలల్లో అమ్ముకునే సినిమా వాళ్లు ఏమైనా సంసారులా?" అని ప్రశ్నించారు. సినిమా ప్రముఖులతో కలిసి సజ్జనార్ మీడియా సమావేశం నిర్వహించడంపై మండిపడ్డారు. రవి భార్య సమాచారం ఇవ్వకుంటే పోలీసులు అతడిని పట్టుకునేవారే కాదని, సినిమా డైలాగులు చెప్పడం మానుకోవాలని హితవు పలికారు. సజ్జనార్ చేసేవన్నీ ఫేక్ ఎన్‌కౌంటర్లేనని, వరంగల్‌లో చేసింది కూడా అదేనని మల్లన్న తీవ్ర ఆరోపణలు చేశారు. "నీకు దమ్ముంటే దేశంలో జరుగుతున్న సైబర్ క్రైమ్‌లు, కిడ్నాప్‌లు, ఆర్థిక నేరాలను ఆపి చూపించు" అంటూ సవాల్ విసిరారు. గతంలో సీవీ ఆనంద్ కూడా ఇలాంటి సైబర్ మోసాలు ఆగవని చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. గత కొంతకాలంగా సినీ పరిశ్రమకు తలనొప్పిగా మారిన ఐబొమ్మ నిర్వాహకుడి అరెస్టుతో ఇండస్ట్రీ వర్గాలు ఊపిరిపీల్చుకున్నాయి. అయితే అధిక టికెట్ ధరల కారణంగా థియేటర్లకు వెళ్లలేని సామాన్యులు మాత్రం రవికి మద్దతు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలోనే మల్లన్న వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది. అయితే, ఆయన వ్యాఖ్యలపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. కొందరు సమర్థిస్తుండగా, మరికొందరు పోలీసు శాఖను అగౌరవపరిచారంటూ మండిపడుతున్నారు. మల్లన్నపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# పేరుకేమో పోలీస్ చేసేది మాత్రం గంజాయి సప్లై

హైదరాబాద్ నివాస్ న్యూస్



నవంబర్ 22 శివమొగ్గలోని సోగానే సెంట్రల్ జైలులో.. అక్రమంగా గంజాయిని తరలించే ప్రయత్నం చేసిన జైలు ఉద్యోగి సాత్విక్ (25) గమ్ టేప్‌లో గంజాయిని చుట్టి.. తన లో-దుస్తులలో దాచి పెట్టుకొని.. జైలులోకి తీసుకెళ్తున్నట్టు గుర్తించిన జైలు ఆఫీసర్స్ ఖైదీలకి గంజాయి సరఫరా చేయడానికి యత్నం. సాధారణ తనిఖీల్లో భాగంగా గంజాయి గుర్తించిన ఇన్స్‌పెక్టర్ జగదీష్ ఎన్ డి పి ఎస్ చట్టం (1985) కింద సాత్విక్‌పై కేసు నమోదు చేసి అరెస్టు.. అతని వద్ద నుంచి 170 గ్రాముల గంజాయి స్వాధీనం

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజోలు పర్యటన పై కలెక్టర్ సమీక్ష..




**అమలాపురం నివాస్ న్యూస్ నవంబర్ 22**

అమలాపురం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నెల 26వ తేదీ రాజోలు నియోజకవర్గాన్ని పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. పర్యటనలో భాగంగా శివకోడు హెలిప్యాడ్‌కు చేరుకుని కేసనపల్లి%-%శంకర్ గుప్తం డ్రెయిన్ వెంట 12 గ్రామాలను సందర్శించి, కొబ్బరి చెట్లు చనిపోయిన రైతుల సమస్యలను తెలుసుకుంటారు. తదుపరి కాపు కళ్యాణ మండపంలో జరిగే 'పల్లె పండుగ 2.0' రాష్ట్రస్థాయి సమావేశంలో పాల్గొంటారు. నియోజకవర్గంలో పలు రోడ్డు పనులకు, నీటి పథకాలకు, ఓహెచ్‌ఎస్‌ఆర్‌లకు సమకూరిన రూ.25 కోట్లకు పైగా నిధులతో శంకుస్థాపనలు, శిలాఫలకాల ఆవిష్కరణలు చేస్తారు. రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ నేతృత్వంలో కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికారులు పర్యటన ఏర్పాట్లను సమీక్షించారు.

# వైరాలో పలు అభివృద్ధి పనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైరా ఎమ్మెల్యే ఆధ్వర్యములో శిలాఫలకాల ఆవిష్కరణ





**నివాస్ న్యూస్ వైరా**

వైరా సాంఘిక సంక్షేమ పాఠశాలలో యంగ్ ఇండియా పాఠశాల తో పాటు అన్ని శాఖల అభివృద్ధి పనులకు సంబంధించిన శిలా ఫలకాలను ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ . మొదటగా గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ఏన్కూరు, సింగరేణి మండలాల్లో గిరిజన వసతి గృహాలకు అనుసంధానంగా రూపాయల 17 కోట్లు వ్యయంతో మంజూరైన బీటీ రహదారి నిర్మాణానికి సంబంధించిన శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ..

గిరిజనుల అభివృద్ధి మా ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యత అని, మంజూరైన బీటీ రహదారి పనులు వెంటనే ప్రారంభించి మార్చిలోపు పూర్తి చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆధ్వర్యంలో సంబందిత ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మధుకర్ మరియు ఉప ఇంజనీర్ రాజు ని ఆదేశించిన ఉప ముఖ్యమంత్రి భట్టి మరియు వైరా ఎమ్మెల్యే. తరువాత వివిధ శాఖల అధికారులు అభివృద్ధి పనుల శిలా ఫలకాలను కూడా ఆవిష్కరించి పనులు త్వరగా పూర్తిచేయాలనీ ఆదేశించిన ఉప ముఖ్యమంత్రి .

# జాతి మనుగడ కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలి : జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్





**నివాస్ న్యూస్ జూలూరుపాడు**

బంజారా జాతి మనుగడ కోసం రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంజారా సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. శనివారం జూలూరుపాడు మండలం మాచినపేట తండాలో జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.జాతి హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకునేందుకు బంజారా జాతి అంతా ఐక్యంగా ముందుకు రావాలని ఆయన అన్నారు. గ్రామస్థులంతా తుల్జా భవాని ముద్దుమేడారం వద్దు అంటూ ప్రతిజ్ఞ చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. బంజారాల ఆత్మగౌరవానికి హాని కలిగించే చర్యలను జేఏసీ అస్సలు సహించబోదని హెచ్చరించారు.యువత జేఏసీలో భాగస్వాములై భవిష్యత్ తరాలకు దిశానిర్దేశం చేయాలని కోరారు. బంజారాలకు అన్ని విధాలుగా అండగా నిలిచి జాతి సంక్షేమం కోసం ప్రతి అంశంపైనా పోరాటం చేస్తామని డాక్టర్ శంకర్ నాయక్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్, జూలూరుపాడు మండలానికి చెందిన మూడ్ రమేష్, భూక్య లలిత, నాగులను కో కన్వీనర్లుగా నియమించినట్లు ప్రకటించారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మూడ్ చిట్టిబాబు,జేఏసీ ప్రధాన కార్యదర్శులు కాన్షిరాం, గుగులోత్ కేశవ్,ట్రెజరర్ బానోత్ రమేష్,కో కన్వీనర్లు గుగులోత్ మోహన్,బానోత్ మోహన్,లావుడియా హనుమంతు,మురళి,భూక్య లలిత,స్రవంతి,మూడ్ రమేష్, బాలియా,హరికిషన్,భద్రం, జగదీష్,లక్ష్మి,నగేష్,నరేష్, రవి,ఆటో యూనియన్ వెంకటేశ్,నాగు,ఇరియా సునీత,బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# మీ కాళ్లు మొక్కుతా సారుపత్తి కొనండి



**మహభూ నగర్ జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 22**

పండించిన పంటలో సగం కూడా కొనని సీసీఐ, మిగతా పత్తి కూడా కొనాలంటూ అధికారుల కాళ్ల మీద పడి వేడుకున్న రైతు మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల ఇండస్ట్రియల్ పార్కులో సీసీఐ ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రానికి, తాను పండించిన 90 క్వింటాళ్ల పత్తి తీసుకువచ్చిన అలంపూర్ ప్రాంతానికి చెందిన మల్లేశ్ అనే రైతు దాదాపు 30 క్వింటాళ్ల పత్తిని వాహనం నుండి దింపిన తరువాత, పత్తి నాసిరకంగా ఉందని, మిగతా పత్తిని కొనలేమని తేల్చి చెప్పిన సీసీఐ అధికారులు దీంతో అంతా ఒకటే రకం పత్తి సారు, మిగతా పత్తి కూడా కొనండి సారు అంటూ అధికారుల కాళ్ల మీద పడి ప్రాధేయపడిన రైతు మల్లేశ్ మరో స్లాట్ బుక్ చేసుకుని, పత్తిని తర్వాత తీసుకురమ్మని రైతుకు తేల్చి చెప్పిన అధికారులు ఇప్పటికే వాహనం అద్దె భరించలేకపోతున్నానని, ఇంకో స్లాట్ బుక్ చేస్తే నా వంతు ఎప్పుడు వస్తుందో తెలియదని ఆవేదన వ్యక్తంచేసిన మల్లేశ్ ఇది ఇందిరమ్మ రైతులను ఏడిపించే రాజ్యం

# రేషన్ మాఫియాలో గ్యాంగ్ వార్ ఆధిపత్య పోరులో రేషన్ మాఫియా డాన్లు




**నివాస్ న్యూస్:నవంబర్.23 తిరువూరు ప్రతినిధి మెహర్ బాబా**

రేషన్ మాఫియాలో గ్యాంగ్ వార్ ఆధిపత్య పూర్ లో డాన్లు! పేదల బియ్యం కోసం ఆరాటం ముడుపులు మత్తులో పోలీస్- సివిల్-అధికారులు అధికారులు! విజిలెన్స్ అధికారులు ఉన్నట్లా లేనట్లా తెలియని పరిస్థితులు! తినమరిగిన కోడి ఇల్లెక్కి కూచినట్లుగా ఉంది తిరువూరు నియోజవర్గంలో వేసిన మాఫియా వ్యవహారం! ఈ అడ్డ నాది ఈ ప్రాంతంలోనే నేను లోడు ఎత్తాలి అంటూ ఎవరికి వారు జారీ చేసుకుంటూ పేదల బియ్యం పక్కదారి పట్టించడానికి తెగ ఆరాటపడుతున్న తిరువూరు నియోజవర్గ రేషన్ మాఫియా! P దౌర్జన్య ధ్యేయంగా మాఫియా డాన్లు తిరువూరు నియోజకవర్గా కేంద్రముగా వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు!రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు! ప్రతి నెల పదుల సంఖ్యలో నియోజకవర్గంలో కాక నందిగామ, మైలవరం నియోజకవర్గంలో, లోడులు ఎత్తుతూ ఇటు మచిలీపట్నం పోర్టుకు తరలిస్తున్న నేపథ్యంలో పట్టించుకోని అధికారులు.

# మహారాష్ట్రలో 24/25 న జరగే గోర్ మళావ్ విజయవంతం చేయండి ది డా.రాజ్ కుమార్ జాదవ్ ధరావత్. "ప్రభుత్వ నోడల్ అధికారి".



**జిల్లా మహబూబా జిల్లా నవంబర్ 22 న్యూస్**

మహారాష్ట్రలోని యవత్మల్ జిల్లాలో ఈ నేల 24/25 న "గోర్ సిక్వాడి" ఆద్వర్యంలో జరగబోయే "గోర్ మళావ్" కార్యక్రమాన్ని సంఘాలకు, ప్రాంతాలకు, రాష్ట్రాలకు అతీతంగా, భారత దేశ వ్యాప్తంగా వివిద రాష్ట్రాల నుండి గోర్ బంజారాలు వెలాదిగా తరలి జాతి ఐక్యత చాటి జయప్రధం చేయాలని పిలుపునిచ్చిన "ప్రభుత్వ నోడల్ అధికారి, లంబాడిల (బంజారా) ఐక్యవేదిక లి లైవ్‌లి రాష్ట్ర అద్యక్షులు ది డాక్టర్.రాజ్ కుమార్ జాదవ్ ధరావత్ , ఈ కార్యక్రమంలో టి టి ఎఫ్ రాష్ట్ర అద్యక్షులు వీరు నాయక్, మాలోత్ శివ నాయక్, గంగావత్ శ్రీనీవాస్ నాయక్, శాంతకుమారి, రమాదేవి , లలిత బాయ్,రాజమని బాయ్,సోనియా, నాగేశ్వరావు, డా.బాలు నాయక్, డా.గోపాల్,సర్దార్,ప్రసాద్,బాష్కర్,బుచ్చ నాయక్ మరియు వివిద ఉద్యోగ, కుల, ప్రజా సంఘాల నాయకులు పాల్గోన్నారు.

# రేపటి తెలంగాణ చరిత్రలో అందెశ్రీ దే మొదటి స్థానం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 22**

వజ్రాల గురించి దశాబ్దాలు, శతాబ్దాలు చర్చించినా కోహినూర్ వజ్రానికి

పోటీ లేనట్టే.. కవులు, కళాకారులు ఎంత మంది ఉన్నా, ఎవరి గురించి చర్చించినా రేపటి తెలంగాణ చరిత్రలో అందెశ్రీ మొదటి స్థానంలో నిలబడుతారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.లి

అందెశ్రీ కీర్తిని తెలంగాణ చరిత్రలో శాశ్వతం చేయడంలో ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవడమే కాకుండా ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన అందెశ్రీ సంతాప సభలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు.

జీవితంలో బడి ముఖమే చూడని సహజకవి అందెశ్రీ రాసిన జయ జయహే తెలంగాణ.. గీతం ఈరోజు ప్రతి బడిలో పాడుకునేంతగా యావత్ తెలంగాణ సమాజాన్ని ప్రభావితం చేసిన గొప్ప కవి అని కొనియాడారు.

బడికి వెళ్లని, బడి ముఖమే చూడని అందెశ్రీ అన్న జయ జయహే తెలంగాణ.. అంటూ ముక్కోటి గొంతుకలను ఏకం చేసి ఈ తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడిపితేనే రాష్ట్ర కల నిజమైంది. ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలే కాదు. ప్రపంచంలోని ప్రతి మూలన ఉన్న గుండెకు జయ జయహే తెలంగాణ.. చేర్చి ఒక ఉద్యమ స్ఫూర్తిని నింపిన గొప్ప తెలంగాణ బిడ్డ అందెశ్రీ.

నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు పాడుకున్నది. కోరుకున్నదే.. జయ జయహే తెలంగాణ రాష్ట్ర గీతంగా ప్రకటించడమే కాకుండా చదువు చెప్పే ప్రతి పుస్తకంలో రాయాలని ప్రజా ప్రభుత్వం ఆ గీతాన్ని పాఠ్య పుస్తకాల్లో మొదటి అంశంగా చేర్చాం.

బాధతో ఉద్వేగంతో ఈ మాట చెబుతున్నా. ఉద్యమంలో స్ఫూర్తిని నింపిన జయ జయహే తెలంగాణ స్వరాష్ట్రం సాకారమైన తర్వాత ఆ గీతం రాష్ట్రీయ గీతంగా అధికారిక హోదా లభిస్తుందని 4 కోట్ల ప్రజలు ఆశించారు.

తెలంగాణ ఉద్యమం ఎవరు చేశారంటే అందెశ్రీ, గద్దర్, గోరటి వెంకన్న, ఒక జయరాజ్ చేశారన్న చర్చ వస్తుందని గత పాలకుల హయాంలో ఆ గీతం మూగబోయింది. పెన్నే కదా అని మన్నుకప్పితే గన్నులై మొలకెత్తుతాయి.. గన్నులై గడీలే కుప్పకూలుతయన్న నినాదాన్ని అందెశ్రీ నిజం చేశారు.

ఉమ్మడి రాష్ట్రంలో సీమాంధ్రకు సంబంధించిన సమైక్యవాదులు ఈ తెలంగాణపై ఆధిపత్యం చెలాయిస్తున్నప్పుడు గద్దరన్న, గూడ అంజన్న, అందెశ్రీ, గోరటి వెంకన్న.. వారి ఆధిపత్యానికి చెరమగీతం పాడాల్సిందేనని, తెలంగాణకు విముక్తి కల్పించాల్సిందేనని మలి దశ ఉద్యమానికి పునాదులు వేశారు.

రాచరికం హద్దు దాటినప్పుడు, తెలంగాణ నేలను చెరబట్టాలని, ఈ నేలపై ఆధిపత్యం చెలాయించాలని అనుకున్నప్పుడల్లా ఈ గడ్డపై పుట్టిన కవులు, కళాకారులు, తమ దుప్పటి దుమ్ము దులిపి దిగంతాలకు తరిమిన చరిత్ర ఈ నేలకు ఉంది.

సర్వం త్యాగం చేసి ఏమీ ఆశించకుండా, ఆలోచించకుండా 5 దశాబ్దాల పని చేసిన ఆ కుటుంబాన్ని ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత. గద్దర్, అందెశ్రీ, ఈ ప్రజా పాలన కోసం శాయశక్తులా పనిచేశారు. వారి పోరాట స్ఫూర్తిని మేము ఎవరూ మరిచిపోలేనిది.

అందెశ్రీ కుటుంబంలో ఉద్యోగం ఇవ్వడంతో పాటు స్మృతివనం కట్టాలనుకున్నాం. అందెశ్రీ నిప్పుల వాగు పుస్తకాన్ని ప్రతి లైబ్రరీలో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. భవిష్యత్తులో కూడా వారి కుటుంబాన్ని ఆదుకునే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది.

ప్రజా ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి చేసుకున్న తరుణంలో 9 మంది ఉద్యమ కారులు, కవులు, కళాకారులను సన్మానించుకోవడమే కాకుండా వారికి 300 గజాల ఇంటి స్థలాన్ని కూడా కేటాయించాం. వారు ఆత్మగౌరవంతో బతకేలా భారత్ ఫ్యూచర్ సిటీలో వారికి ఇండ్లు కట్టించే కార్యక్రమాన్ని కూడా తీసుకోవాలని మంత్రి దామోదర రాజనర్సింహ కి సూచిస్తున్నా.

అందెశ్రీ పేరిట జానపద విశ్వవిద్యాలయంతో పాటు సభలో వక్తలు చేసిన సూచనలపైన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అవసరమైన నిర్ణయం తీసుకుంటాం.. నాకు అత్యంత ఆప్తుడు. మనసుకు చాలా దగ్గరివాడు. అందెశ్రీ యాదిలో ఈ సంస్మరణ సభ ఏర్పాటు చేసిన వారికి మనస్ఫూర్తిగా అభినందనలు అని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ , పొన్నం ప్రభాకర్ , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ఎమ్మెల్సీ, పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , పలువురు ఎంపీలు, ప్రజాప్రతినిధులు, అందెశ్రీ సతీమణి మల్లుబాయి తో పాటు కవులు, రచయితలు, కళాకారులు, మేధావులు ఈ సంస్మరణ సభలో పాల్గొని అందెశ్రీ కి నివాళులర్పించారు.

# 20 ఏళ్లలో జరగనిది బీజేపీ చేసి చూపింది, ఇదే అతిపెద్ద వ్యూహం!



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 22

బీహార్ రాజకీయాల్లో ప్రస్తుతం అలజడి జరుగుతోంది. నూతనంగా ఏర్పడిన జాతీయ ప్రజాస్వామ్య కూటమి (%చీణాా%) ప్రభుత్వం మంత్రివర్గంలో శాఖల కేటాయింపులో ఒక చారిత్రక నిర్ణయం తీసుకుంది.గత 20 ఏళ్లలో మొదటిసారిగా హోం మంత్రిత్వ శాఖ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ వద్ద లేకుండా పోయింది. ఎంతో ముఖ్యమైన, సాధారణంగా ముఖ్యమంత్రి వద్దే ఉండే ఈ హోం శాఖను ఇప్పుడు బీజేపీకి చెందిన ఉప-ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరికి అప్పగించారు. శాఖల కేటాయింపులో తీసుకున్న ఈ నిర్ణయం బీహార్ రాజకీయాలపై బీజేపీ పెరుగుతున్న ప్రభావాన్ని, అధికార సమీకరణాల్లో వచ్చిన మార్పును స్పష్టంగా తెలియజేస్తోంది.

హోం శాఖ పగ్గాలు బీజేపీ చేతిలోకి!

బీహార్‌లో నితీష్ కుమార్ నేతృత్వంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ, శాంతిభద్రతలకు సంబంధించిన హోం శాఖను నితీష్ కుమార్ తన వద్దే ఉంచుకోవడం ఒక సంప్రదాయంగా ఉండేది. అయితే, గురువారం (నవంబర్ 20, 2025) జరిగిన 26 మంది మంత్రుల (ముఖ్యమంత్రితో సహా) ప్రమాణ స్వీకారం అనంతరం ప్రకటించిన శాఖల కేటాయింపులో ఈ సంప్రదాయం తెగిపోయింది.



# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం.

**మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతీ.**

**ఇంటింటికి ఇందిరమ్మ చీర**

**ఇందిరమ్మ ఉక్కు సంకల్పం ప్రతి మహిళలో ఉండాలి**

**ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరాలి**

**ములుగు నివాస్ న్యూస్ నవంబర్ 22**

ములుగు, వెంకటాపూర్, గోవిందరావు పేట తాడ్వాయి మండలాల్లో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క. ప్రజా ప్రభుత్వం రాష్ట్రం లోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదని, ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మహిళా ఉన్నతి – తెలంగాణ ప్రగతీఅని, మహిళలు వ్యాపార రంగంలో రాణించడానికి వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. శనివారం ములుగు, వెంకటాపూర్, గోవిందరావు పేట తాడ్వాయి మండలాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లతో కలిసి మంత్రి సీతక్క మహిళా సంఘాలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు. అనంతరం ములుగు మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 370 సంఘాలకు నలభై ఆరు కోట్ల యాభై లక్షల రూపాయల ఋణాల చెక్కను అందచేయడంతో పాటు 38 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ చెక్కులను మంత్రి అందచేశారు. అనంతరం వెంకటాపూర్ మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 195 సంఘాలకు ఇరువై ఆరు కోట్ల యాభై లక్షల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క అందచేశారు. అనంతరం వెంకటాపూర్ మండల పరిధిలోని 43 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ/ షాది ముభారక్ చెక్కులను మంత్రి అందచేశారు. అనంతరం గోవిందరావు పేట మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 283 సంఘాలకు ఇరువై తొమ్మిది కోట్ల ఎనభై ఆరు లక్షల యాభై వేల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క అందచేశారు. అనంతరం తాడ్వాయి మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 120 సంఘాలకు ఎనిమిది కోట్ల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క అందచేశారు. అనంతరం తాడ్వాయి మండల పరిధిలోని 11 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ/ షాది ముభారక్ చెక్కులను మంత్రి అందచేశారు.

ఈ సందర్భలాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళ లేనిదే సృష్టి లేదని, మహిళలు ఎక్కడ పూజిస్తారో అక్కడ దేవతలు వెలుస్తారని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు వారిని గౌరవించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ ఫలాలను ప్రవేశ పెడుతున్నారని వివరించారు. మహిళా సంఘాల గ్రూపులోని ప్రతి మహిళను గుర్తించడానికి ప్రత్యేక చీరలను పంపిణీ చేస్తున్నామని, సిరిసిల్లలో నేత కార్మికులచే తయారు చేయించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలను ఆహ్వానించడానికి చీరే సారే తో ఆహ్వానం పలుకుతామని అదే తరహాలో సంఘంలో చేర్చడానికి చీరలతో ఆహ్వానం పలుకుతున్నామని తెలిపారు. రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులు 25 రకాల వ్యాపారాలు చేసుకోవడానికి వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నామని, మహిళలు సంతోషంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం సంతోషంగా ఉంటుందని తెలిపారు. ఆకాశంలో సగభాగం మహిళలే ఉండగా మన నియోజకవర్గాలలో సైతం సగభాగం మహిళలు ఉన్నారని అన్నారు. తనకు సోదరులు ఎవరు లేరని నియోజకవర్గంలోని మహిళలు, పురుషులే అక్క చెల్లెల్ని అన్నదమ్ములని, నియోజకవర్గమే తన కుటుంబమని తెలిపారు. వచ్చే సంవత్సరం మార్చి 8వ తేదీ లోపు ప్రతి మహిళకు చీరలను అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సీతక్క సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిర మహిళా శక్తి సంఘాలను బలోపేతం చేయాలని ప్రభుత్వం ఏర్పాటైన మొదటి రోజు నుంచి కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేయాలని సంకల్పించుకున్నారని తెలిపారు.



ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంఘాలలో మొత్తం 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని , రాబోయే రోజుల్లో సంఘాలలో కోటి మందిని పెంచి వారిని కోటీశ్వరులను చేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించుకుందని అన్నారు.

ప్రస్తుతం మహిళలు కాలంతో పోటీ పడడమే కాకుండా అన్ని రంగాలలో అభివృద్ధిలో ఉన్నత స్థానాలలో ఉన్నత అధికారులలో తమ ఉనికిని చాటుకుంటున్నారని అటెండర్ నుంచి కలెక్టర్ వరకు కూడా మహిళ అధికారులు పని చేస్తున్నారని అన్నారు. వార్డ్ మెంబర్ నుంచి మంత్రులుగా రాష్ట్రపతి వరకు మహిళలు చరిత్రను తిరగరాస్తున్నారని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిర మహిళా శక్తి సంఘాల ద్వారా ఇందిరమ్మ చీరలను ఇవ్వడం జరుగుతుందని , గతంలో మహిళలు కేవలం వంటింటికి మాత్రమే పరిమితమై ఉండేవారని వారిపై అనేక ఆంక్షలు ఉండేవని ప్రస్తుత కాలంలో మహిళలు అన్ని రంగాలలో ముందుకు పోవడమే కాక కోట్ల రూపాయలను వ్యాపారాలను కూడా నిర్వహిస్తున్నారని తెలంగాణలో ఒక మహిళా సంఘానికి గరిష్టంగా 20 లక్షల రూపాయల రుణ సదుపాయం కల్పించి వారిని ఆర్థికంగా వ్యాపార రంగాలలో తెలంగాణ ప్రభుత్వం ముందుకు తీసుకుపోతుందని తెలిపారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను గౌరవించాలి, మహిళల్ని కాపాడాలి, మహిళలను ఆర్థికంగా ఎదిగించే విధంగా సహాయం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇన్సూరెన్సులు, వంటి అనేక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని అన్నారు.

మహిళా సంఘ సభ్యులను ఎక్కడికి వెళ్లినా గుర్తుపట్టే విధంగా వారికి ప్రత్యేకంగా డ్రెస్ కోడ్ విధానాన్ని ఏర్పాటు చేశామని ఈ నేపథ్యంలోని గత సంవత్సరం నరకాలం పాటు సిరిసిల్ల నేత కార్మికులతో నేయించిన చీరాలను పంపిణీ చేయడం జరుగుతుందని దీని ద్వారా నేత కార్మికులకు కూడా ఉపాధి అందుతుందని అన్నారు.

ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని అదేవిధంగా మహిళా సంఘం సభ్యులకు అదే బస్సులకు యజమానులు కూడా చేసిందని, మహిళలకు పెట్రోల్ బంకులు ఇందిరా

శక్తి క్యాంటీన్, వడ్డీ లేని రుణాలు, ఈవెంట్ మేనేజ్మెంట్ ఈ విధంగా సుమారుగా 20 నుంచి 25 రకాల వ్యాపారాలను మహిళలకు అందుబాటులోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు.

తెలంగాణలో చీరల పంపిణీ కార్యక్రమం ద్వారా మహిళలు ఎంతో సంతోషంగా ఉన్నారని , ఒక కుటుంబంలో మహిళ సంతోషంగా ఉంటే ఆ కుటుంబం సభ్యులు అందరూ సంతోషంగా ఉంటారని తెలంగాణ ప్రభుత్వం అందరి సంతోషాన్ని ఎల్లప్పుడూ కోరుకుంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ చైర్మన్ రవీందర్ రెడ్డి, పిఎస్ సి ఎస్ చైర్మన్లు

సత్తి రెడ్డి, రాములు, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, ఏ పి డి శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మూడోరోజు ముగిసిన ఐబొమ్మ రవి విచారణ




**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 22**

విచారణకు సహకరించని ఐబొమ్మ రవి. పొంతనలేని సమాధానాలు చెప్తున్న ఇమంది రవి. యూజర్ ఐడీ, పాస్వర్డ్లు అడిగితే గుర్తు లేదు, మరిచిపోయా అని సమాధానం ఇస్తున్న రవి. ఎథికల్ హ్యాకర్ల సాయంతో హార్డ్ డిస్కులు, పెన్ డ్రైవ్లు ఓపెన్ చేస్తున్న పోలీసులు.

# కర్నూల్ జిల్లా పాలెగాడు




కర్నూలు జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 22

డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడిన బైక్ ఇవ్వలేదని పోలీస్ స్టేషన్ నుంచి జీపు ఎత్తుకెళ్లిన పాలెగాడు ఆలూరుకు దగ్గర గ్రామానికి చెందిన యువరాజు అనే వ్యక్తిని బుధవారం రాత్రి డ్రంకెన్ డ్రైవ్ కేసులో పట్టుకున్నారు బైక్ను స్వాధీనం చేసుకున్నారు. నిన్న స్టేషన్కు వచ్చిన యువరాజు తన బైక్ను తిరిగి ఇవ్వాలని పోలీసులను కోరాడు. వారు నిరాకరించడంతో, నా బైక్ ఇవ్వకపోతే మీ జీపు తీసుకెళ్లిపోతా అని హెచ్చరించాడు యువరాజు మందు కైపులో మాట్లాడుతున్నాడని భావించిన పోలీసులు పట్టించుకోలేదు

అయితే, చెప్పినట్టుగానే యువరాజు అక్కడే ఉన్న సి ఐ. జీపును తీసుకుని ఊరికి వెళ్లిపోయాడు పోలీస్ జీపు ను ఎత్తుకొచ్చిన విషయం తెలుసుకున్న అతడి సోదరుడు జీపును తిరిగి పోలీస్ స్టేషన్కు తీసుకొచ్చాడు.

# ప్రభుత్వ రంగాన్ని బలహీనపరిచే చర్యలు

అమరావతి :నివాస్ న్యూస్ ప్రతినిధి రాష్ట్రంలో ప్రభుత్వరంగాన్ని మరింత నిర్వీర్యం చేస్తున్నారని, బహుళ పంటలు పండే భూములనే పరిశ్రమల పేరుతో లాక్కుంటున్నారని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వికేంద్రీకరణ చర్చావేదిక నాయకులు సి.రామచంద్రయ్య, కె.వసుంధర, సలీం మాలిక్ అన్నారు. విజయవాడ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై చర్చించేందుకు తాము చర్చావేదికను ఏర్పాటు చేశామని, రాష్ట్రానికి సంబంధించి కొన్ని అంశాలపై తమ వైఖరిని బహిరంగపరచడం కోసం ఈ వేదికను ప్రారంభించామని చెప్పారు. ఈ సరదర్భంగా సి.రామచంద్రయ్య మాట్లాడుతూ వెనుకబడిన జిల్లాలకు బడ్జెట్లో ఎంత కేటాయించారు. ఎంత ఖర్చు చేశారనేది తెలపాలన్నారు. అలాగే సిఐఐ సమ్మిట్ల పేరుతో గత పదేళ్లుగా నిర్వహించిన సదస్సుల్లో వచ్చిన పెట్టుబడులు ఎన్నో లిఖితపూర్వకంగా తెలపాలని కోరారు. పెట్టుబడుల పేరుతో భూములను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి అంతకంతకూ దిగజారిపోతోందని, పంటలకు గిట్టుబాటు ధర ఉండటం లేదని పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వివరించారు. అలాగే రాష్ట్రానికి అప్పులభారం పెరుగుతోందని అన్నారు. వీటిని అంతిమంగా ప్రజల నుండే వసూలు చేస్తారని తెలిపారు. అమరావతి రెండోదశలకు భూములు తీసుకోవడాన్ని తీరు వ్యతిరేకిస్తున్నామని వివరించారు. రైతులకు గిట్టుబాటు ధరల లేదని, పంటలను చేలల్లోనే వదిలేస్తున్నారని పేర్కొన్నారు. మామిడికి తూతూమంత్రంగా నామమాత్రపు ధర చెల్లించారని అన్నారు. వారిపట్ల పూర్తి నిర్లక్ష్యంతో ఉన్నారని, యుద్ధప్రాతిపదికన వారిని ఆదుకోవాల్సి ఉందని వివరించారు. వెనుకబడిన జిల్లాలకు కేటాయింపులు ఖర్చులను లెక్కలతో సహా బయటపెట్టాలన్నారు. నెల్లూరు జిల్లా



ఉలవపాడు మండలం కరేడు గ్రామాల రైతుల పోరాటానికి తాము మద్దతు తెలుపుతున్నామని వివరించారు. ఒక సోలార్ ప్లాంటు కోసం 8458 ఎకరాలు సేకరించడం అమానుషమని తెలిపారు. దానికి బంజరు భూములు కేటాయించి భూసేకరణ ఉత్తర్వులు వెంటనే విరమించాలని కోరారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేసేందుకు తీసుకొచ్చిన జిఓ 590ని రద్దు చేయాలని అన్నారు. ఆరోగ్యరంగంపై బడ్జెట్ కేటాయింపులు పెంచి వైద్య సదుపాయాలు బలోపేతం చేయాలని తెలిపారు. అమరావతిని సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టని చెప్పారని, కానీ అదిప్పుడు గుదిబండగా మారుతుందని వివరించారు.

# యువత విజ్ఞానం నైపుణ్యంతోనే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారు







గుంటూరు, నవంబరు 22 నివాస్ న్యూస్ ప్రతినిధి యువత విజ్ఞానం, నైపుణ్యంతో అవకాశాలను అందిపుచ్చుకుని సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గల్లా మాధవి తెలిపారు. శనివారం స్థానిక బ్రాడీపేట బండ్లమూడి హనుమాయమ్మ మహిళా డిగ్రీ కళాశాలలో యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నహౌహౌ జిల్లా యువజనోత్సవాలు – 2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలోహౌహౌపశ్చిమ నియోజకవర్గంహౌశాసన సభ్యులు గల్లా మాధవి పాల్గొన్నారు. వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, జ్యోతి వెలిగించి సభను ప్రారంభించారు.హౌహౌఈ సందర్భంగా శాసన సభ్యులు గల్లా మాధవి మాట్లాడుతూ విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోను పాల్గొనటం ద్వారా మనోవికాసాన్ని పొందుతారని చెప్పారు. సమాజంలో స్త్రీ పురుషులకు సమాన అవకాశాలు ఉన్నాయని, ఇతర అంశాలపై డైవర్ట్ కాకుండా కష్టపడి నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించుకోవాలన్నారు. మహిళలు, బలహీన వర్గాలకుహౌసమాన హక్కులు కోసం, సాంఘిక దురాచారాలను అరికట్టడానికి కృషిచేసిన త్యాగమూర్తులు నిజమైన హీరోలని, వారిని ఆదర్శంగా తీసుకొని యువత స్ఫూర్తి పొందాలన్నారు. యువతీహౌయువకులు జిల్లాహౌహౌ యువజన ఉత్సవాల్లో ఉత్తమమైన ప్రతిభ కనబరిచి డివిజన్, రాష్ట్ర స్థాయిలోనూ రాణించి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

ఇన్చార్జి స్టెప్ సీఈఓ డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మీ మాట్లాడుతూ మహిళలు దీక్ష దక్షతతో అన్ని రంగాల్లోను రాణిస్తున్నారు అని తెలిపారు. జిల్లా ఉపాధి అధికారి దుర్గాబాయి మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి లక్ష్యాన్ని నిర్దేశించుకొని వాటిని సాధించే వరకు ప్రణాళిక ప్రకారం కృషి చేయాలన్నారు. యువత ఉపాధి అవకాశాల కోసం ఎంప్లాయిమెంట్ వెబ్సైట్ లు రిజిస్టర్ చేసుకోవాలన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ నజీమా బేగం మాట్లాడుతూ లక్ష్యసాధనలో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా అధిగమించడం ద్వారానే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదుగుతారని చెప్పారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కౌసల్య, ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ సుధాకర్, స్టెప్ మేనేజర్ రాధిక, వివిధ కళాశాలకు చెందిన విద్యార్థులు , యువతీ, యువకులు పాల్గొన్నారు. సభ అనంతరం జిల్లాస్థాయి యువజన ఉత్సవాల్లో సాంస్కృతిక విజ్ఞాన వైజ్ఞానిక అంశాలపై పోటీ నిర్వహించారు.

# పున: ప్రారంభం కానున్న అతిపెద్ద అణువిద్యుత్ ప్లాంట్

టోక్యో : నివాస్ న్యూస్ ప్రతినిధి 2011 విపత్తు తర్వాత మొదటిసారి ప్రపంచంలోనే అతిపెద్ద అణువిద్యుత్ ప్లాంట్ పున:ప్రారంభానికి జపాన్ స్థానిక అధికారులు శుక్రవారం ఆమోదం తెలిపారు. జపాన్ అణు నియంత్రణ సంస్థ నుండి తుది అనుమతి రావాల్సి వుందని నిగాటా గవర్నర్ హిడెయో హనజుమీ పేర్కొన్నారు. 2011లో సంభవించిన భారీ భూకంపం, సునామీ కారణంగా ఫుకుషిమా అణు విద్యుత్ ప్లాంట్ తీవ్రంగా దెబ్బతినడంతో జపాన్ ప్రభుత్వం ప్లాంట్ను మూసివేసిన సంగతి తెలిసిందే.వనరులు తక్కువగా ఉండటంతో .. ప్రస్తుతం జపాన్ శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించాలని నిర్ణయించింది. 2050 నాటికి కర్బన ఉద్గారాల విడుదలను పూర్తిగా నిలిపివేయడానికి మరియు ఎఐ కోసం పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చేందుకు అణుశక్తిని పునరుద్ధరించాలని ప్రభుత్వం భావిస్తోంది. సునామీలు, ఇతర విపత్తులను తట్టుకునేలా ఈ భారీ ప్లాంట్లో ఇటీవల 15 మీటర్ల ఎత్తైన గోడను నిర్మించింది. 2011 భారీ విపత్తు



అనంతరం కఠినమైన భద్రతా ప్రమాణాలు విధించిన తర్వాత, పశ్చిమ మరియు దక్షిణ ప్రాంతాల్లో ఉన్న 14 రియాక్టర్లు తిరిగి పనిచేయడం ప్రారంభించాయి.

# మొండి బకాయిలను వసూలు చేయండి: కమీషనర్



గుంటూరు, నవంబర్ 22 నివాస్ న్యూస్ ప్రతినిధి

పన్నువసూళ్లకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, మొండి బకాయిదారుల ఇళ్లు లేదా కమర్షియల్ సంస్థల ట్యాప్ కనెక్షన్ లు తొలగించాలని అడ్మిన్ కార్యదర్శులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, అధికారులకు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శనివారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో రెవెన్యూ విభాగ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత వార్డ్ సచివాలయాల వారీగా ఉన్న అసెస్మెంట్లు, బకాయిలు, రోజువారీ వసూళ్లు చేయాల్సిన లక్ష్యంపై సమీక్షించి, పన్ను వసూళ్లలో నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రోజువారీ నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా చేయాల్సిన పన్ను వసూళ్లలో జీరో శాతంతో ఉన్న అడ్మిన్ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ